


పాఠకులు, ప్రకటన కర్తలు, ఏజెంట్లకు

## సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు

పండుగ సందర్భంగా గురువారం మా కార్యాలయానికి సెలవు.. శుక్రవారం సంచిక వెలువడదు.. పునర్దర్శనం శనివారం..



శివశంకర్ రావు
మేనేజింగ్ డైరెక్టర్


తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

గురువారం, జనవరి 15, 2026 | సంపుటి-2 సంచిక-26 పేజీలు-6

The Largest Readers Local Digital Daily


# సంక్రాంతి వచ్చిందోచ్



### నేడు సంక్రాంతి..రేపు కనుమ

- వేడుకలకు సిద్ధమైన ఉమ్మడి మెదక్ జిల్లా
- ఘనంగా ముగిసిన భోగి వేడుకలు
- అలరించిన రంగవల్లులు, గొబ్బెమ్మలు
- ఊరూరా దూడా బసవన్నల సందడి
- వాకిళ్లను ముద్దాడుతున్న రంగవల్లులు
- పట్టణాల నుంచి సొంతూళ్లకు చేరుకుంటున్న పల్లెవాసులు


వివరాలు 3లో

సంక్రాంతి వచ్చింది.. సంబురాలు తెచ్చింది.. చిక్కటి చలిని చీల్చుకుంటూ ఎగిసే భోగి మంటలు.. రంగవల్లులను సింగారించుకునే లోగిళ్లు.. గరక, పూలు, బొట్లతో కొలువుదీరే గొబ్బెమ్మలు.. అయ్యగారికి.. అమ్మగారికి దండం పెట్టే బసవన్నలు.. భోగిపండ్లు.. బొమ్మల కొలువులు.. కొత్త అల్లుళ్లు.. కొంటె మరదళ్లు.. పిండి వంటల ఘుమఘుమలు.. ఇలా ప్రతి ఇంటా సరదాలు పూయించే సంక్రాంతి సంబురాలు బుధవారం నుంచి మొదలయ్యాయి. మొదటి రోజు భోగి వేడుకలను ఉమ్మడి జిల్లావ్యాప్తంగా జరుపుకున్నారు. తెల్లవారు జామునే భోగి మంటలు వేశారు. పిల్లలు పతంగులు ఎగుర వేస్తూ కేరింతలు కొట్టిస్తుంది. భోగితో మొదలై కనుమతో పండుగ ముగుస్తుంది. కొత్త కోడళ్లతో, అల్లుళ్లు, ఆడపడుచులతో పల్లెలు సందడిగా మారాయి. ఉదయాన మహిళలు వాకిళ్లను రంగురంగుల ముగ్గులతో నింపి, వాటి మధ్య ఆవు పేడతో చేసిన గొబ్బెమ్మలను ఉంచారు. వాటిపై గరక పోసలు ఉంచి, చుట్టూ నవధాన్యాలు, పండ్లు పోశారు.

సిరి న్యూస్, ప్రత్యేక ప్రతినిధి







## జర్నలిస్టుల అరెస్ట్ కక్షపూరితం

- అరెస్టు చేసిన జర్నలిస్టులను వెంటనే విడుదల చేయాలి
- సంక్రాంతి పండుగ సమయంలో కక్షసాధింపులా..
- మీడియాలో ఏదైనా కథనాలు ప్రచురితం అయితే.. నోటీసులు ఇవ్వాలి
- నోటీసులు ఇవ్వకుండా అరెస్టులు చేయడం సమంజసమా?
- ఇది కేవలం పత్రిక స్వేచ్ఛను అరించడమే
- కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల మీద కక్ష సాధింపు ఆపాలి
- ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి

2

## ప్రజల జీవితాల్లో భోగి భోగ భాగ్యాలు సంక్రాంతి కొత్త కాంతి కనుమ కనువిందుగా



- సిద్దిపేట జిల్లా ప్రజలకు మకర సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు..
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే మంత్రి హరీష్ రావు

**సిరి న్యూస్, ప్రత్యేక ప్రతినిధి :** సిద్దిపేట జిల్లా ప్రజలకు మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు గారు భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సకల సంపదలతో సంక్రాంతి పర్వదినాన్ని కుటుంబ సభ్యులంతా కలిసి ఆనందంగా జరుపుకోవాలని.. ఈ సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన కాంతి తీసుకరావాలని ఆకాంక్షించారు.. ప్రజలందరు సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని... పసిడి పంటలతో పరిడ విల్లాలన్నారు.. ఈ భోగి పండగ మన అందరికి భోగా భాగ్యాలు ప్రసాదించాలి అని, కనుమ పండగ కనువిందుగా జరుపుకోవాలని ఈ సంక్రాంతి పండగ ప్రజల జీవితంలో నిత్యం కాంతులు విరిసిల్లాలి అని భగవంతున్నీ కోరుకున్నారు.. ప్రజలందరికి శుభం చేకూరాలని , ఈ పర్వదినాన్ని ఆనందంగా జరుపుకోవాలని కోరారు. సంక్రాంతి సందర్భంగా ఎగరవేసే పతంగుల పట్ల చిన్నారుల పై తల్లి తండ్రులు ద్రుష్టి పెట్టాలని, తగు జాగ్రత్తలు తీసువాలని హరీష్ రావు సూచించారు.

# ఇంటింటా స్వీట్ల పంపిణీ



▪ బీఆర్ఎస్ నాయకులు కొత్తగొల్ల సోమశేఖర్

**సదాశివపేట. జనవరి 14 (సిరి న్యూస్)** : శ్రీ రాఘవేంద్ర నగర్ కాలనీలో బిఆర్ఎస్ యువ నాయకులు కొత్త గొల్ల సోమశేఖర్ సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఇంటింటి వెళ్లి స్వీట్లు పంపిణీ ముఖ్యఅతిథి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ చేతులమీదుగా స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా చింత గోపాల్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలను కలిగి ఉండాలని కోరుకుంటున్నారు. కొత్తగొల్ల సోమశేఖర్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అనేది ముఖ్యంగా మహిళలు ఇంటి ముందు వివిధ రకాల ముగ్గులు వేసి వాటిని రంగులతో దిద్ది గొబ్బెమ్మలతో ముగ్గులు అలంకరించడం జరుగుతుంది. అదేవిధంగా వారి జీవితాలు కూడా రంగులమయంగా ఉండాలని కోరుకుంటున్నానన్నారు. పురుషులు గాలిపటాలను ఎగురవేస్తూ పండుగను అంగరంగ వైభవంగా జరుపుకుంటారు. 8వ వార్డులోని ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డాకూరి అశోక్, వెల్చాలా అంజయ్య, నాగేష్, విట్టల్, రాఘవేందర్, చారి, శివ , యాదుల్, అజ్జు, శ్రీకాంత్ ,శరత్, రత్నాకర్ రెడ్డి, కిష్టా గౌడ్, యాకుబ్, గౌస్, బాలరాజ్, గోపాల్ నాయక్, శ్రీను, జగదీష్ గౌడ్, జైపాల్ 8వ వార్డు పెద్దలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం

▪ గుండ్ల మాచునూర్ సర్పంచ్ శ్రీహరి



**హత్నూర, జనవరి 14 (సిరి న్యూస్)** : మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదం చేస్తాయని గుండ్ల మాచునూర్ సర్పంచ్ శ్రీహరి అన్నారు. సంక్రాంతి సందర్భంగా జాతి రత్నాలు టీం ఆధ్వర్యంలో రెండు రోజులపాటు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ముగింపు కార్యక్రమానికి సర్పంచ్ శ్రీహరి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ స్నేహపూర్వక వాతావరణం లో క్రీడలు నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులు దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఇలాంటి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు యువకులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గునుకుంట్ల శంకర్, వార్డు సభ్యులు తలారి లక్ష్మీ శ్రీనివాస్, సంతోష బాబు, శివకుమార్, జగన్ యాదవ్,అంకిత ప్రభాకర్, బద్రేశ్, సంతోషా రమేష్, శ్రీశైలం, నాయకులు ముత్యాలు, శంకర్ ఆంజనేయులు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల అరెస్ట్ కక్షపూరితం



• ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి
• అరెస్టు చేసిన జర్నలిస్టులను వెంటనే విడుదల చేయాలి

**నర్సాపూర్, జనవరి 14 (సిరి న్యూస్)** : ఎన్టీవీ రిపోర్టర్లను మంగళవారం అర్ధరాత్రి అరెస్ట్ చేయడాన్ని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తీవ్రంగా ఖండించారు. ఆమె మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సమయంలో కుటుంబంతో బయటికి వెళ్తున్న ఓ రిపోర్టర్ ని పని ముగించుకొని వెళ్తున్న మరో రిపోర్టర్ ని అర్ధరాత్రి అరెస్ట్ చేయాల్సిన పరిస్థితి ఏముందని ప్రశ్నించారు. మీడియాలో ఏదైనా కథనాలు ప్రచురితం అయితే దానిపైన పూర్తి విచారణ జరిపి నోటీసులు ఇవ్వాలి ఆ తర్వాత అరెస్టులు చేయాలి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అరెస్టులు చేయడం ఎంత వరకు. సమంజసమన్నారు. ఇది కేవలం పత్రిక స్వేచ్ఛను అరించడమే అన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల మీద కక్ష సాధింపు చర్యలు చేపడుతుందని మండిపడ్డారు. ప్రభుత్వానికి వార్తలు అనుకూలంగా ప్రచురితం దాన్ని సానుకూలంగా ఉంటారు, వ్యతిరేఖంగా రాస్తే దాన్ని కక్ష సాధింపు చర్యలు చేపట్టడం మంచి పద్దతి కాదని అన్నారు. అరెస్ట్ చేసిన జర్నలిస్టులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సత్యంగౌడ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# దళితులకు అన్యాయం



**హత్నూర, జనవరి 14 (సిరి న్యూస్)** : గత 40 సంవత్సరాలుగా మండలం ఏర్పడిన నాటి నుండి మొదలుకొని ఒక్కసారి కూడా దళితులకు సర్పంచ్ల ఫోరంలో , నామినేటెడ్ పదవులలో అగ్రవర్ణాల పార్టీలు అవకాశం కల్పించడం లేకపోతున్నాయి. ఆత్మ కమిటీ డైరెక్టర్లలోను పార్టీ అధ్యక్ష పదవుల్లోనూ దళితులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని దళిత సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇదిలా కొనసాగితే రానున్న కాలంలో ఎం పి టి సి , జెడ్ పి టి సి ఎలక్షన్లలో తీవ్ర ప్రభావితం చేస్తామని దళిత సంఘాల నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మైసగళ్ళ బుచ్చంద్ర అంబేద్కర్ సేవాసమితి జిల్లా కార్యదర్శి గునుకుంట్ల కమలాకర్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి నల్లుల్ల ప్రవీణ్ కుమార్ బీఎస్పీ జిల్లా నాయకుడు పవన్ పొట్లగళ్ల ప్రవీణ్ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బోరుపట్ల గ్రామ వార్డు సభ్యులు గొప్ప పవన్ కళ్యాణ్ వెంకటేష్ కుమార్ పండు అభిలాష్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి ఖానాపూర్‌లో సంక్రాంతి క్రీడా పోటీలు



**హత్నూర, జనవరి 14 (సిరి న్యూస్)** : మండలంలోని రెడ్డి ఖానాపూర్ గ్రామంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని గత రెండు రోజులుగా జరుగుతున్న గ్రామీణ క్రీడా పోటీలు ఉత్కంఠభరితంగా సాగుతున్నాయి.శుక్రవారం జరిగిన వాలీబాల్ క్రీడా పోటీలు ఎంతో రసవత్తరంగా సాగాయి.పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు తమ అత్యుత్తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ ప్రత్యర్థి ఆటగాళ్లను మట్టికరిపించారు.గత ఎనిమిదేళ్ళ నుండి గ్రామంలో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.గ్రామీణ క్రీడా పోటీలు యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఎంతో దోహదపడుతాయని వారన్నారు.

# ప్రజలందరికీ మకర సంక్రాంతి శుభాకాంక్షలు



**టేక్మాల్ డిసెంబర్ 14 (సిరి న్యూస్)** : తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ గారికీ రాష్ట్ర సర్పంచులకు టేక్మాల్, బోడ్మట్ పల్లి గ్రామ ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు శ్రేయోభిలాషులకు మిత్రులకు అధికారులకు మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా రాష్ట్ర సర్పంచుల ఫోరం కార్యదర్శి అవినాష్ కుమార్ మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మకర సంక్రాంతి శుభాకాంక్షలు. మండల ప్రజలు గ్రామ ప్రజలు సకల సంపదలతో సంక్రాంతి పర్వదినాన్ని కుటుంబ సభ్యులంతా కలిసి ఆనందంగా జరుపుకోవాలని.. ఈ సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన కాంతి తీసుకరావాలని ఆకాంక్షించారు.. ప్రజలందరూ సుఖసంతోషాలతో సుబిక్షంగా ఉండాలని. పసిడి పంటలతో పరిడవిల్లాలన్నారు.. ఈ సంక్రాంతి పండగ మన అందరికి భోగా భాగ్యాలు ప్రసాదించాలి అని, కనుమ పండగ కనువిందుగా జరుపుకోవాలని ఈ సంక్రాంతి పండగ ప్రజల జీవితంలో నిత్యం కాంతులు విరిసిల్లాలి అని భగవంతున్నీ కోరుకున్నారు.. ప్రజలందరికి శుభం చేకూరాలని, ఈ పర్వదినాన్ని ప్రజలందరూ ఆనందంగా జరుపుకోవాలని కోరారు... సంక్రాంతి సందర్భంగా ఎగరవేసే పతంగుల పట్ల చిన్నారుల పై తల్లి తండ్రులు దృష్టి పెట్టాలని, తగు జాగ్రత్తలు తీసువాలని ఆయన సూచించారు.

# సంక్రాంతి వచ్చిందోచ్





## నేడు సంక్రాంతి.. రేపు కనుమ

- వేడుకలకు సిద్ధమైన ఉమ్మడి మెదక్ జిల్లా
- ఘనంగా ముగిసిన భోగి వేడుకలు
- అలరించిన రంగవల్లులు, గొబ్బెమ్మలు
- ఊరూరా డూడూ బసవన్నల సందడి
- వాకిళ్లను ముద్దాడుతున్న రంగవల్లులు
- పట్టణాల నుంచి సొంతూళ్లకు చేరుకుంటున్న పల్లెవాసులు





**సిరి న్యూస్, ప్రత్యేక ప్రతినిధి :** మూడు రోజుల ముచ్చటైన సంక్రాంతి వేడుకలు జిల్లాలో ఘనంగా ఆరంభమయ్యాయి. గురువారం జిల్లా ప్రజలు 'భోగి' వేడుకను ఘనంగా నిర్వహించుకున్నారు. వాడవాడలా వేకువ జామునే భోగి మంటలు వేశారు. పాతసామగ్రిని, పాత వస్తువులతో భోగిమంటల్లో వేసి కాల్చి, పాతకు స్వస్తి చెప్పి, కొత్త క్రాంతిని స్వాగతించారు. భోగి వేడుకల్లో భాగంగా కొందరు తమ పిల్లలకు భోగిపళ్లు పోసి, వారికి దిష్టితీశారు. కాగా గురువారం సంక్రాంతిని, శుక్రవారం కనుమ వేడుకలకు ప్రజలు సిద్ధమయ్యారు. రైతులు తమ ఇంట కొత్త ధాన్యంతో చేసిన పిండివంటలతో వేడుకలను ఉత్సాహ వాతావరణంలో నిర్వహించు కోనున్నారు.



### గొబ్బెమ్మలు..

ఆవు పేడతో పిడికిలి పరిమాణంలో గోపురం ఆకారంలో చేసి వాటి మధ్యలో గరిక రెమ్మలు చెక్కి చుట్టూ పసుపు, కుంకుమలతో అలంకరిస్తారు. వాకిళ్లలోని ముగ్గుల మధ్యన గడప గడపకు రెండు వైపులా జతలు జతలుగా పెడుతారు. వాటి చుట్టూ చిక్కుడకాయలు రేగు పండ్లు, నవధ్యానాలు, బంతిపూలు పోశారు. రంగురంగుల ముగ్గులు సైతం అలరించాయి.. భోగి రోజు భోగి కుండలు, పాల కుండల ముగ్గులు వేశారు. సంక్రాంతి రోజు రథం ఇంటి లోపలికి ఇచ్చినట్లు వేసే ముగ్గులు, కనుమ రోజు రథం బయటికి వెళ్తుతున్నట్లు రంగవల్లులు వేస్తారు. చివరి రోజున రథం ముగ్గు వేస్తారు.

### డూడూ బసవచి జరుగుతుందని చెప్పు అంటూ గంగిరెద్దుల తలలను ఊపిస్తూ గంగిరెద్దుల కున్నల సందడి..

రావమ్మా మహాలక్ష్మీ.. రావమ్మా.. అంటూ హరిదాసుల సంకీర్తనలు, పిల్లాపాపలు సల్లంగుండాలని డూడూ బసవన్నలు దీవించే దృశ్యాలు కనిపించనున్నాయి. బసవన్న అమ్మవారికి దండం పెట్టూ ఈ ఇంటికి మేలు జరుగుతుందని చెప్పు మంలస్తులు కనింపించనున్నారు. సూర్యోదయం కంటే పండుగ రోజులు ముందే లేచి రకరకాల బట్టలతో గంగిరెద్దులను అలంకరించుకుని వాయిద్యాలతో ప్రదర్శనకు వస్తారు. సన్నాయి, బూర, డోలు, చేతిలో కంచుతో చేసిన చిన్న చేగంట, నెత్తిన రంగుల తలగుడ్డ, చెవికి కమ్మల జోడు, భుజాల మీద కండువాలు, గంగిరెద్దులకు ఇచ్చిన శిక్షణ వారి ఆటపాటల్లో స్పష్టంగా కనిపించనున్నది.

### పిండి వంటలు

సంక్రాంతి పండుగ సమయంలో బియ్యం పిండితో అరిసెలు చేసుకోవడం ఆనవాయితి. మిగిలిన పిండితో చిన్నగా చిక్కుడు గింజల మాదిరిగా చేసి భోగి రోజున చిన్న పిల్లలకు దిష్టి తీసేందుకు ఉపయోగిస్తారు. ఉదయమే స్నానమాచరించి కొత్త బట్టలు ధరిస్తారు.

### కనుమ..

సంక్రాంతి మరుసటి రోజున.. గురువారం నిర్వహించే పండుగను కనుమ. నోములు నోముకున్న వారు తమ చుట్టు ప క్కల ఉన్న ముత్తైదులను పిలిచి నో ము వస్తువులను వారికి వాయినంగా ఇస్తారు. పొలాలు దున్నే ఎద్దులకు కృతజ్ఞతలు తెలిపే విధంగా చేయడం ఆనవాయితీ.

### ఘనంగా భోగి..

సంక్రాంతికి ముందు రోజు భోగిని బుధవారం ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ రోజు సూర్యుడు ధనుష్ రాశిలోంచి మకర రాశిలోకి ప్రవేశిస్తాడు. స్వర్గలోకపు వాకిళ్లు తెరుస్తారని నమ్మకం ఉన్నది. తెల్లవారుజామునే భోగి మంటలు వేశారు. సజ్జ, నువ్వుల రొట్టెలు ప్రత్యేకం. తీపి వంటకాలతో పాటు ప్రత్యేకంగా వీటిని ఆరగించారు. చిక్కుడు కూరతో రొట్టెలను కలిపి తింటే ఆ రుచే వేరు.

### మొదలైన సందడి


సంక్రాంతితో పల్లెల్లో సందడి మొదలైంది. బతుకు దెరువు కోసం దూరప్రాంతాలకు వెళ్లిన కూలీలు సైతం సొంతూళ్లకు చేరుకున్నారు. బంధువుల, ఆత్మీయుల పలకరింపులతో ఇండ్లన్నీ కళకళలాడుతున్నాయి. పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజలు పండుగకు సర్వం సిద్ధం చేసుకున్నారు. నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నారు. రంగు రంగుల ముగ్గులతో వాకిళ్లు ఆకర్షణీయంగా కనిపిస్తున్నాయి.







# కాముని గోనయ్య వర్ధంతి



**శివంపేట్ జనవరి 14 ( సిరి న్యూస్):** గోమారం గ్రామం లో దివంగత నేత జాతీయ మచ్యకారుల రాష్ట్ర మాజీ అధ్యక్షులు స్వర్గీయ కాముని గోనయ్య గారి నాల్గవ వర్ధంతి సందర్బంగా గోమారం గ్రామంలో అయన విగ్రహానికి అయన కుటుంబం మాజీ ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులు కాముని విజయలక్ష్మి శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా నర్సాపూర్ తాలూకా ఇంచార్జ్ బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి పేదల పెన్నిధి ఆవుల రాజిరెడ్డి , నర్సాపూర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పెద్దపట్లోరి మాధవరెడ్డి గ్రామ సర్పంచ్ కుమ్మరి హైమావతి ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ నర్సింహారెడ్డి, పాక్స్ మాజీ డైరెక్టర్ నర్సింలు పంచాయతీ సభ్యులు, వేణుగోపాల్ రెడ్డి, వెంకటరెడ్డి, శ్రీధర్ రెడ్డి, నాగరాజు, చెంద్రయ్య ఎంబీసీ రాష్ట్ర అధ్యక్షులు గోగికర్ సుధాకర్ పాల్గొని దివంగత నేత కాముని గోనయ్య గారి ఆశయాలను కొనియాడారు ప్రజల తో అయన కుంటువంటి సానిహిత్యని, పెదప్రజల కొరకు అయన చేసిన సేవలను గుర్తు చేసారు, గతంలోరాష్ట్ర మాజీ మంత్రి కెసిఆర్, మాజీ ఎమ్మెల్యే మదనరెడ్డి గారి సహకారం తో గోమారం గ్రామానికి జీడిమెట్ల డిపో బస్సులను వేయించిన గనతా దివంగత నేత కే దక్కింది అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో సికింద్లపూర్ ఉప సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి నాయకులు రాజిరెడ్డి, నర్సింగ్, నవీన్, గడ్డం రాజు, బిక్షపతి, వడ్డే వీరేష్, శ్రీను, గోపాల్, యాదయ్య, రాజేందర్, శ్రీకాంత్, బిక్షపతి, శ్రీనివాస్ రెడ్డి,పూల్ సింగ్, చెంద్రారెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బీఆర్ఎస్ విమర్శలు



అవినీతి రహిత పాలన అందించడమే కాంగ్రెస్ లక్ష్యం అని, మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బీఆర్ఎస్ పార్టీ ఆరోపణలు చేస్తే సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ నాయకులను ఉద్దేశించి హెచ్చరించారు. రామాయంపేట మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకుడు, రామయంపేట మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ మున్సిపాలిటీలో రెండున్నర కోట్ల అవినీతి జరిగిందంటూ చేసిన ఆరోపణలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చౌదరి సుప్రభాత్ రావు ఖండించారు. అవినీతి జరిగినట్టు ఏవైనా ఆధారాలు ఉంటే అధికారులకు ఫిర్యాదు చేయాలని, దానిపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని, అలా కాకుండా కేవలం మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఇబ్బంది పెట్టే విధంగా ఆరోపణలు చేస్తే సహించేది లేదని, స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పైన కానీ,కాంగ్రెస్ పార్టీ నాయకులపై కానీ ఏమైనా అసత్యపు ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. అవినీతి రహిత పాలన అందించడమే కాంగ్రెస్ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామయంపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సరాఫ్ యాదగిరి, మాజీ కౌన్సిలర్ లు గజవాడ నాగరాజు, దేమే యాదగిరి, చిలుక గంగాధర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చింతల స్వామి, సుంకోజు దామోదర్, దోమకొండ యాదగిరి, పోచమ్మల అశ్విని శ్రీనివాస్, పోచమ్మల గణేష్, యేనిశెట్టి అశోక్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు..

## అభివృద్ధికి ప్రభుత్వంచే

# నిధులు విడుదల చేపిస్తా



**డిసెంబర్ 14 (సిరి న్యూస్) :** కొల్చారం గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం చే ప్రత్యేక విధుల మంత్రితో మాట్లాడి నిధులు విడుదల చేస్తానని నర్సాపూర్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి తెలిపారు బుధవారం కొల్చారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు రాంపూర్ గ్రామంలో సర్పంచ్ సంగమేశ్వర్ తన సొంత నిధులతో ఏర్పాటుచేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ను రాజిరెడ్డి ప్రారంభించారు అనంతరం గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ అభివృద్ధి కోసం ప్రభుత్వం చే నిధులు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు ముఖ్యంగా బస్తి దవాఖాన గత 4 సంవత్సరాల క్రితం నిధులు మంజూరు అయితే ఇప్పటివరకు పనులు ప్రారంభించలేదని సూచించారు రాజిరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు తొందరలో మంత్రి తో మాట్లాడి త్వరలో పనులు ప్రారంభించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు సర్పంచ్ సంగమేశ్వర్ ఉప సర్పంచ్ శ్రీశైలం వార్డు సభ్యులు నాయకులు మహేందర్ రెడ్డి నాగరాజు జింగిడి పోచయ్య గోవర్ధన్ రెడ్డి విట్టల్ రెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు..

## సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి



**వెల్దుర్తి జనవరి 14 (సిరి న్యూస్) :** మండల ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఈ సంక్రాంతి పండుగను మరింత ఉత్సాహంగా జరుపుకోవాలని కాంగ్రెస్ జిల్లా నాయకులు హనుమన్న గారి నరేందర్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా అందరికీ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎల్లప్పుడూ అందరికీ అందుబాటులో ఉండి భవిష్యత్తు తరాలు బాగుండాలని సంకల్పంతో ప్రతిక్షణం పాటుపడి ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానని తెలియజేశారు. ప్రతిక్షణం ప్రజల సంక్షేమం కోసమే పాటుపడుతున్నాని, ఎల్లప్పుడు వాస్తవాలను ముందు ఉంచి అభివృద్ధి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. అభివృద్ధికి ఎల్లప్పుడూ ప్రజలు అండగా ఉంటారని ఆశిస్తున్నానని తెలియజేశారు.

# బద్రీయ తాండ రహదారి మోక్షం

- పిచ్చి మొక్కలు తొలగించిన నూతన సర్పంచ్ కున్య



**చిలిపిచేడ్, జనవరి 14 (సిరి న్యూస్) :** చిలిపిచేడ్ మండలం బద్రియ తండా రహదారికి మోక్షం లభించింది. మెదక్ టు సంగారెడ్డి జాతీయ రహదారి దర్గా నుండి తాండా వరకు సుమారు 1.5 కిలోమీటర్ల మేర రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు పెరిగి వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యను గమనించిన నూతన సర్పంచ్ రామావత్ కున్య తన సొంత ఖర్చులతో డోజర్ ద్వారా ఆ మొక్కలను తొలగింపజేశారు. ప్రమాదాల నివారణకు తక్షణమే స్పందించిన సర్పంచ్ను తండావాసులు అభినందించారు.


# అదుపుతప్పి ఇసుక లారీ బోల్తా



**తూప్రాన్, జనవరి 14 (సిరి న్యూస్) :** మున్సిపల్ పరిధిలో ని వెంకటాపూర్ గ్రామంలో బుధవారం రోజు మధ్యాహ్నం సమయంలో భద్రాచలం నుండి ఇసుక లోడుతో సంగారెడ్డి కి వెళ్లే లారీ అదుపుతప్పి బ్రిడ్జిని ఢీకొని చెరువు అలుగు కాలువలు పడిపోవడం తో లారీలో ఉన్న ఇసుక మొత్తం కాలువలు పడిపోవడంతో పాటు బ్రిడ్జిని బలంగా ఢీకొనడంతో లారీ పూర్తిగా ధ్వంసం అవ్వడం లారీ డ్రైవర్ స్వల్ప గాయాలతో ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు ప్రమాదం ఎలా జరిగిందనే విషయాన్ని పక్కన పెడితే ఇసుక దొరకని సమయంలో ఇసుక లారీ యజమానులకు డీడీలు రాక నానా ఇబ్బందులు పడుతున్న క్రమంలో ఇలాంటి పరిస్థితి పండుగ పూట ఎదురవడం లారీ ఓనర్ దురదృష్టకరం అని స్థానిక లారీ యజమానులు భావిస్తున్నారు..

# మల్కాపూర్ కోనాయిపల్లి పీబీ రహదారిపై గుంతలమాయం

- సర్పంచ్ చొరవతో తాత్కాలిక పరిష్కారం



**తూప్రాన్, జనవరి 14 (సిరి న్యూస్) :** తూప్రాన్ మండలం మల్కాపూర్ నుంచి కోనాయిపల్లి పిబి వరకు ఉన్న బీటీ రోడ్డు భారీ గుంతలను మల్కాపూర్ ఆదర్శ గ్రామ సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ బుధవారం స్వయంగా స్పందించి రోడ్డుపై ఏర్పడిన భారీ గుంతలను మట్టితో పూడ్చించారు దీంతో చుట్టుపక్కల గ్రామాల వారు వాహనదారులు ప్రజలు కొంతవరకు ఉపశమనం పొందారు.. గ్రామ ప్రజలు సర్పంచ్ పని తీరును అభినందిస్తూ శాశ్వతంగా రోడ్డు మరమ్మతులు చేపట్టాలని సంబంధిత అధికారులను కోరారు



# వైద్యులు సమయపాలన పాటించాలి

- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**కౌడిపల్లి, జనవరి 14 (సిరి న్యూస్) :** ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు నాణ్యమైన, ఉచిత వైద్య సేవలు నిరంతరం అందించాలంటే వైద్యాధికారులు కచ్చితంగా సమయపాలన పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్పష్టం చేశారు. బుధవారం కౌడిపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, రోగులకు అందుతున్న వైద్య సేవల తీరును, హాజరు రిజిస్టర్, మందుల నిల్వలను పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలో నూతనంగా నిర్మాణంలో ఉన్న సిహెచ్సి (కమ్యూనిటీ హెల్త్ సెంటర్) ఆసుపత్రి భవనాన్ని పరిశీలించి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులపైనే ఎక్కువగా ఆధారపడుతున్నారని, అలాంటి సమయంలో వైద్యులు సమయానికి విధుల్లో హాజరు కావడం అత్యంత కీలకమని అన్నారు. ప్రతి రోగికి మర్యాదతో మాట్లాడుతూ సమర్థవంతమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆసుపత్రిలో అన్ని రకాల అవసరమైన మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, స్టాక్ రిజిస్టర్‌ను నిత్యం అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. నూతనంగా నిర్మిస్తున్న పిహెచ్సి/సిహెచ్సి భవనాన్ని నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రజలకు సేవలందించేలా త్వరితగతిన పనులు పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను

# త్వరితగతిన నిర్మించాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**మెదక్, సిరి న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు. మంగళవారం సాయంత్రం రామాయంపేట మున్సిపల్ పరిధిలో నూతనంగా నిర్మించనున్న ఇండియా ఇంటిగ్రేటెడ్ గ్రేటర్ స్కూల్ నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలోని విద్యార్థులను ప్రపంచ స్థాయిలో పోటీలో ముందు వరుసలో ఉంచేందుకు ఇంటిగ్రేటెడ్ యంగ్ ఇండియా రెసిడెన్షియల్ విద్యాసంస్థలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నెలకొల్పుతుందని అన్నారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి అనువైన పరిస్థితులు, అనుకూల వాతావరణం, రవాణా సదుపాయం, విద్యార్థులకు ఏ మేరకు భద్రత ఉంటుందన్నారు .నేల స్వభావం తదితర అంశాలను నిశితంగా పరిశీలించారు. సమగ్ర సమగ్ర వివరాలతో ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణానికి సంబంధించి స్థల సేకరణ, నిర్మాణ పనులు, తదితర అంశాలపై అధికారులు అడిగి తెలుసుకున్నారు. అధికారులు ఎప్పటికప్పుడు ఈ నిర్మాణాలపై సమీక్షిస్తూ ఉండాలని ఆదేశించారు. ప్రత్యక్షంగా క్షేత్రస్థాయిలో నిర్మాణ ప్రదేశాలకు వెళ్లి పర్యవేక్షించాలని సూచించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణ పనుల్లో తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ రజిని కుమారీ తో పాటు అధికారులు ఉన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు అండగా వెల్దుర్తి గ్రామ సర్పంచ్

- దండెం ఆదర్శ్




**వెల్దుర్తి, జనవరి 14 (సిరి న్యూస్) :** వెల్దుర్తి మండలం మేజర్ గ్రామపంచాయతీ నూతన సర్పంచ్‌గా దండెం ఆదర్శ్ బాధ్యతలు స్వీకరించిన అనంతరం, గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాల సరైన సమయానికి రాకపోవడంతో పారిశుద్ధ్య కార్మికులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని తెలుసుకున్న గ్రామ సర్పంచ్ తన సొంత నిధులైన ఒక్క లక్ష పదివేల రూపాయలు గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులందరికీ సంక్రాంతి పండుగ సందర్భంగా వాళ్ళ కున్న అవసరాలను దృష్టిలో పెట్టుకొని అందరికి వేతనాలు ఇవ్వడం జరిగింది. గ్రామ పరిపాలనలో భాగంగా కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధిలో పారిశుద్ధ్య కార్మికులు, గ్రామపంచాయతీ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం, ప్రజలకు మౌలిక సేవలు అందించడంలో వారి సేవలు అభినందనీయమని అన్నారు. కార్మికుల సమస్యలను సకాలంలో పరిష్కరించి, వారి హక్కులు మరియు సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. గ్రామంలో పారిశుద్ధ్యం, తాగునీరు, వీధిదీపాల నిర్వహణ, మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి గ్రామాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తామని తెలిపారు. ప్రజలకు జవాబుదారీతనం, పారదర్శకతతో కూడిన పాలన అందించడమే తమ లక్ష్యమని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సభ్యులు, ఇతర సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.





# అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి ఆభరణాలు ఊరేగింపు

- ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్
- టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి

**సదాశివపేట. జనవరి 14 (సిరి న్యూస్) :** కష్టాలను తొలగించే శ్రీ అయ్యప్ప స్వామి కృపతో ప్రజలందరినీ చల్లంగా చూడాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆశీర్వాదాలు అందరి పై ఉండాలని, ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా సదాశివపేటలో అయ్యప్ప స్వామి ఆభరణాల ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించడం చాలా సంతోషకరమన్నారు. బుధవారం మకర సంక్రాంతిని పురస్కరించుకుని సదాశివపేట పట్టణంలోని అయ్యప్ప మందిర్ సేవా సమితి పెద్దలు శంకర్ గురుస్వామి, సుధాకర్ గౌడ్ గురుస్వామి ల ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్ప ఆభరణాల ఊరేగింపును స్థానిక శ్రీ సంగమేశ్వర మందిరం ఆలయంలో ఆభరణాలకు పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం ఊరేగింపుగా 108 రోజుల మాలధారణ స్వాములు నెత్తిన పెట్టుకొని పెట్టేతులే ఆటపాటలతో, డప్పు వాయిద్యాలు,కోలాటం, వివిధ సంస్కృతిక కార్యక్రమాల ద్వారా ఊరేగింపుగా బయలుదేరి శాస్త్రి రోడ్,గొల్ల కేరి మీదగా దుర్గమ్మ మందిర్ చేరుకొని అక్కడనుండి గడి మైసమ్మ గాంధీ చౌక్ మీదగా నాలుగు గంటల వరకు అయ్యప్ప మందిరం చేరుకొని ఆలయంలో స్వామివారికి కార్యక్రమాలు ప్రత్యేక అభిషేక పూజ కార్యక్రమాలు, అయ్యప్ప స్వాముల భజన కీర్తనలు, సాయంత్రం శబరి లో వెలిగించే దివ్య జ్యోతి కార్యక్రమాన్ని చేయడం జరుగుతుందని, జ్యోతి దర్శన కార్యక్రమం పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నప్రసాద వితరణ చేయడం జరుగుతుందని అయ్యప్ప సేవ సమితిపెద్దలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సదాశివపేట పట్టణంలో అయ్యప్ప మాలధారణ కార్యక్రమాన్ని స్తానిక సంగమేశ్వర మందిరంలో కీర్తిశేషులు నరసింహారావు గురు స్వామి ఆధ్వర్యంలో 1986లో అయ్యప్ప మాలధారణ వేసుకోనిపూజలు నిర్వహించడం జరిగిందన్నారు. ఆ విధంగాఆభరణాల ఊరేగింపు గత 15 సంవత్సరాల నుండి నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆభరణాల ఊరేగింపు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అయ్యప్ప స్వాములకు,పట్టణ వివిధ పార్టీల పెద్దలకు నాయకులకు ప్రజలకు. అయ్యప్ప స్వామి కృప ఉండాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆయా పార్టీనాయకులు. అయ్యప్ప స్వామి దీక్ష స్వాములు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







# క్రీడలు మానసిక శారీరక ఆనందాన్ని ఇస్తాయి

- రాయికోడ్ ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావు



**వట్టిపల్లి జనవరి 14 (సిరి న్యూస్):** వట్టిపల్లి మండల్ బిజిరిపూర్ గ్రామంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా వాలీబాల్ టౌర్నమెంట్ రైకోడ్ ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావు చేతుల మీదుగా ప్రారంభించాడు. క్రీడలు ప్రతి మనిషి జీవితానికి మానసిక శారీరకంగా ఎంతోగానో ఉపయోగపడతాయని ఇప్పుడు ఆధునిక వసతులను బానిసలు అయ్యి క్రీడలకి దూరం అయ్యి హాస్పిటల్ కి దగ్గఅరౌతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిజిలిపూర్ గ్రామంలో యువత మంచిదారిలో నడుస్తోంది అని ఆయన అన్నారు .ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావు క్రీడలతో పాటు యువకులు మంచి కార్యక్రమాలు చేస్తూ గ్రామానికి దేశానికి ఉపయోగ పడాలనిఅన్నారు. కార్యక్రమం ప్రారంభించి స్వయంగా రాయికోడ్ ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావు ఆటలాడటం యువకులను మరింత ఉత్సాహ పరిచారు. ఈకార్యక్రమంలో రైకోడ్ ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావు, బిఆర్ఎస్ సర్పంచ్ నాగమణి , మర్వెల్లి గ్రామ సర్పంచ్ శివచరణ్, బూత్కూర్ సర్పంచ్ వనజాల విశ్వాస్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట్ పాటిల్, శ్రీకాంత్, ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు కాజా, అరవింద్, శంకర్, కాశీనాథ్, శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ నవీన్, సదానందం, కేరూర్ వీరన్న, వార్డ్ మెంబర్ భాగేష్, బట్టు అశోక్, మొగులయ్య, కేరూరు మల్లేశం, నర్సింలు ,తదితరులు పాల్గొన్నారు.